# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

**పరీక్షల విభాగం**

బొమ్మూరు,రాజమహేంద్రవరం – 533124, తూర్పుగోదావరి జిల్లా.

coe@teluguuniversityap.in

**డా ॥ ముసుగు శ్రీనివాసరావు**

పరీక్షల నియంత్రణాధికారి


## ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలు / పాఠశాలల సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు

## వార్షిక పరీక్షల ప్రకటన – 2026

దరఖాస్తు ఫారంను మరియు నియమాలను www.teluguuniversityap.in ద్వారా డౌన్ లోడ్ చేసుకుని నిర్ణీత రుసుం డి.డి. జతపరచిన దరఖాస్తు ఫారాన్ని పరీక్ష రాసే కళాశాల / పాఠశాలల్లో సమర్పించవలసి ఉంటుంది.

**సర్టిఫికెట్ / డిప్లొమా కోర్సు వార్షిక పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈ క్రింది సూచనలు జాగ్రత్తగా చదివి , దరఖాస్తును పూరించాలి.**

| | పరీక్ష ఫీజుల వివరాలు | | | |
|---|---|---|---|---|
| | సర్టిఫికెట్ | అటెండెన్స్ ఎగ్జంప్షన్ | డిప్లొమా | అటెండెన్స్ ఎగ్జంప్షన్ |
| రెగ్యులర్ విద్యార్థులకు | రూ. 1500/- | -- | రూ. 1800/- | -- |
| ప్రైవేటు విద్యార్థులకు | రూ. 1500/- | రూ. 2000/- | రూ. 1800/- | రూ. 2000/- |
| **అదనపు డిసిప్లేన్ లో ఒక్కొక్క దానికి (అడిషనల్ డిసిప్లేన్)** | | | | |
| రెగ్యులర్ విద్యార్థులకు | రూ. 1100/- | -- | రూ. 1300/- | -- |
| ప్రైవేటు విద్యార్థులకు | రూ. 1100/- | -- | రూ. 1300/- | -- |

ఫీజు ఏదైనా జాతీయ బ్యాంకు నుంచి **'REGISTRAR, P.S.TELUGU UNIVERSITY, RAJAMAHENDRAVARAM'** పేర రాజమహేంద్రవరంలో చెల్లుబాటు అయ్యే విధంగా డి.డి. తీసుకొని పరీక్ష దరఖాస్తు ఫారంతో జతచేయాలి. అంధ విద్యార్థులకు పరీక్ష ఫీజు మినహాయింపు ఉంటుంది. అంధ విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతిని జతపరచవలసి ఉంటుంది.

**పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలు :**

1. సాధారణ రుసుంతో తేది : 02-02-2026 నుండి 28-02-2026 వరకు
2. రూ. 500/- లు ఆలస్యపు రుసుంతో తేది : 01-03-2026 నుండి 16-03-2026 వరకు

పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు సంబంధిత కళాశాల /పాఠశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సమర్పించవలసిన చివరి తేదీలు :

1. సాధారణ రుసుంతో తేది : 28-02-2026
2. రూ. 500/- లు ఆలస్యపు రుసుంతో తేది : 17-03-2026
3. విద్యార్థులు సమర్పించిన దరఖాస్తులు సంబంధిత కళాశాల / పాఠశాల ప్రిన్సిపాల్స్ ధ్రువీకరించి ( పరిశీలన అనంతరం) పరీక్షల నియంత్రణాధికారి, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బొమ్మూరు, రాజమహేంద్రవరం – 533124 వారికి తేది : 18-03-2026, సా. 5.00 గంటల లోపు అందేటట్లు పంపాలి. ఆ తర్వాత అందిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించబడవు.

**నిబంధనలు :**

1. దరఖాస్తులో పేర్కొన్న వివరాలన్నీ అభ్యర్థుల స్వంత దస్తూరితో ఉండాలి. ఏమైనా తప్పుడు సమాచారం ఇచ్చినట్లయితే అందుకు పూర్తి బాధ్యత అభ్యర్థులే వహించవలసి ఉంటుంది. అడిషనల్ డిసిప్లేన్ లో హాజరయ్యే వారు అటెండెన్స్ ఎగ్జంప్షన్స్ ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు.
2. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు పరిశీలించబడవు. తిరస్కరించబడిన దరఖాస్తులు మరియు పరీక్ష ఫీజు డి.డి. ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడవు.
3. **సర్టిఫికెట్ కోర్సు పరీక్ష రాసే విద్యార్థులకు 2026, జూలై 1వ తేదీ నాటికి 14 సంవత్సరాల వయస్సు నిండినవారైఉండాలి. నిర్ణీత వయస్సు 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థులు పరీక్ష రాయదానికి అర్హులు కారు.** Cut - off **తేదీ దాటని వారి దరఖాస్తులను పరీక్షలకు అనుమతించడం జరగదు. ఈవిషయంలో సంబంధిత కళాశాలలు / పాఠశాలలు వారే పూర్తిగా స్క్రూటినీ చేసి అర్హులైన విద్యార్థుల దరఖాస్తులను మాత్రమే విశ్వవిద్యాలయానికి పంపవలసి ఉంటుంది.**
4. డిప్లొమా కోర్సు పరీక్ష రాయాడానికి సర్టిఫికెట్ కోర్సు పాస్ అయిన తర్వాత రెండు సంవత్సరాల వ్యవధి ఉండాలి.
5. పూర్తి చేసిన దరఖాస్తుల్ని పరీక్ష రాయదలచిన కళాశాల/ పాఠశాలలోనే సమర్పించాలి. పరీక్ష తేదీకి వారం ముందుగా అదే కళాశాల / పాఠశాల నుంచి హాల్ టికెట్లు పొందాలి.
6. పరీక్షలు 2026, మే నెలలో జరుగుతాయి. తేదీలు, టైం-టేబుల్ వివరాలు ప్రిన్సిపాల్‌కు పంపడం జరగుతుంది.
7. దరఖాస్తు మొదటి పేజీ పైభాగంలో రెగ్యులర్ / ప్రవేట్ పరీక్షల్లో దేనికి హాజరయ్యేది స్పష్టంగా తెలపాలి.
8. **డిప్లొమా కోర్సు :** సిద్ధాంతం పేపర్-1, పేపర్-2లో ఏ ఒక్కటి తప్పినా తిరిగి రెండు పేపర్లు రాయవలసి ఉంటుంది. అలాగే ప్రాయోగికం (ప్రాక్టికల్స్)లో కూడా ఏ పేపరు తప్పినా రెండు పేపర్ల పరీక్షలు రాయవలసి ఉంటుంది.
9. **సర్టిఫికెట్ కోర్సు :** సిద్ధాంతం, ప్రాయోగికంలో ఏ ఒక్కటి తప్పినా తిరిగి రెండు పేపర్లు రాయవలసి ఉంటుంది.
10. సిద్ధాంతం పరీక్షలకు సంబంధించి కనీసం ఐదుమంది, ప్రాయోగిక పరీక్షలకు సంబంధించి ప్రతి అంశంలో కనీసం ఐదుమంది అభ్యర్థులు లేకపోతే ఆయా కళాశాలల / పాఠశాలల ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సమీప పరీక్షాకేంద్రం (విశ్వవిద్యాలయం కేటాయించిన)లో పరీక్ష రాయవలసి ఉంటుంది. సమీప కళాశాల / పాఠశాల రెండింటిలో తక్కువ అభ్యర్థులుంటే ఆ రెండు కళాశాల/ పాఠశాలను కలిపి, ఒకే కేంద్రంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అభ్యర్థులు తమ హాల్ టికెట్స్ తీసుకొనే రోజు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రం వివరాలు వారు దరఖాస్తు చేసుకున్న కళాశాల/ పాఠశాల కార్యాలయంలో తెలుసుకోవచ్చు.
11. కర్ణాటక సంగీతం, మృదంగం, డోలు, కూచిపూడి నృత్యం, భరతనాట్యం, ఆంధ్రనాట్యం,పేరిణీ నృత్యం పరీక్షల్ని ఇంగ్లీషు లేదా తెలుగు భాషల్లో, కథక్ నృత్యం, తబల, సితార్, హిందూస్థానీ సంగీతం పరీక్షల్ని ఇంగ్లీషు, తెలుగు,హిందీ భాషల్లో మాత్రమే అభ్యర్థులు పరీక్షలు రాయవలసి ఉంటుంది. నోటిఫికేషన్‌లో తెలిపిన కోర్సులకు మాత్రమే దరఖాస్తు చేయవలసి ఉంటుంది.
12. పరీక్ష రాయదలచిన కేంద్రం కళాశాల / పాఠశాలల ప్రిన్సిపాల్స్ ధ్రువీకరణ పొందని దరఖాస్తులు పరీక్షల నియంత్రణాధికారి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,బొమ్మూరు రాజమహేంద్రవరం - 533124కి నేరుగా పంపినచో అట్టి దరఖాస్తులు తిరస్కరించబడును. ఈవిషయంలో ప్రిన్సిపాల్స్ తగు చర్య తీసుకోవలసి ఉంటుంది.

**పరీక్షల నియంత్రణాధికారి**

**వయస్సు ధ్రువీకరణకు సంబంధించిన పదవ తరగతి మెమో,మున్సిపాలిటీ, గ్రామపంచాయితీ, రెవెన్యూశాఖ వారు ఇచ్చిన** Birth Certificate **మాత్రమే అనుమతించబడును. వాటి ఆధారంగానే అభ్యర్థి పేరు తండ్రిపేరు, సర్టిఫికేట్ పై నమోదు చేయడం జరుగుతుంది.** School Bonafide Certificate **పెట్టిన దరఖాస్తులు** (Reject)**తిరస్కరించబడును.**